## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.10-07-2024 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 02-07-2024. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/1- ది.30-01-2024 మంగళవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను మరియు ది.17-02-2024 శనివారం నాడు జరిగిన ప్రత్యేక (బడ్జెట్) సభ్య సమావేశపు తీర్మానమును ధృవపరచుట గురించి.

2/2- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

3/3- కార్పొరేటర్ కు కేటాయించిన వార్డు బడ్జెట్ ఏ సంవత్సరం, ఆ సంవత్సరం లోనే పనులు చేసే విధముగా అధికారులకు ఆదేశాలు ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

4/4- కార్పొరేటర్ల కు కేటాయించిన వార్డు బడ్జెట్ ను రూ.30 లక్షలు నుంచి 50 లక్షలు వరకు పెంచవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

5/5- పటమట ప్రాంతంలో ఉన్నటువంటి over head ట్యాంకుల ద్వారా ప్రజలకు అందించే మంచినీటిని శుద్ధి చేసినటువంటి krishna water ను పైపుల ద్వారా అందించాలని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

6/6- పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను అన్ని డివిజన్ ల లోను పెంచే విధంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

7/7- రాష్ట్రంలో 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో గెలుపొందిన నూతన ప్రభుత్వానికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, మంత్రివర్యులకు విజయవాడ నగరపాలక సంస్థ తరపున అభినందనలు తెలియజేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

8/8- రాష్ట్రంలో 2024 సం.లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో గెలుపొందిన విజయవాడకు చెందిన పార్లమెంటు సభ్యులు మరియు విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు నియోజక వర్గాల శాసన సభ్యులకు

అభినందనలు నగరపాలక సంస్థ ద్వారా తెలియచేస్తూ నూతనంగా ఎన్నికైన వారికి కార్పొరేషన్ తరపున పౌర సన్మానము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

9/9- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా గృహ మరియు వాణిజ్య కేంద్రాల నుండి చెత్త సేకరణను చేపట్టినందులకు వారి నుండి వసూలు చేయబడుచున్న వినియోగపు ఛార్జీగా "చెత్త పన్ను" వసూలు చేయు విధానమును వెంటనే ఉపసంహరించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

10/10- విజయవాడ నగరంలో ప్రజలు అంటు వ్యాధులకు గురి అవుటకు కారణభూతమైన దోమలను నివారించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

11/11- విజయవాడ నగర ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేయుచున్న వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేపట్టి నగర సుదూర ప్రాంతాలకు తరలించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

12/12- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా గార్బేజీ చెత్తను తరలించుటకు గాను స్వచ్ఛ సర్వేక్షణ పథకం లో భాగంగా క్లాప్ (CLAP) ఆటోలను వినియోగించుట జరుగుచున్నది. ఈ ఆటోలకు డ్రైవర్లుగా పని చేయుచున్న కార్మికులకు చెల్లించవలసిన పెండింగ్ వేతన బకాయిలు వెంటనే చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని మరియు వారికి కనీస వేతనాలు అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

13/13- ప్రధానమంత్రి ఆవాజ్ యోజన (PMAY) మరియు AP టిడ్కో సంస్థ ద్వారా నగరం లోని నివాస గృహాలు లేని నిరుపేదల లబ్దిదారులకు నివాస గృహాలు కేటాయించుటకు నిర్మించబడిన గృహాలను అర్హులుగా గుర్తించబడిన పేద లబ్దిదారులకు వెంటనే కేటాయించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

14/14- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా వివిధ డివిజన్ లకు సప్లయి చేయబడుచున్న వాటర్ పొల్యూషన్ తో కూడినదిగా మారడం వలన ఆయా డివిజన్ ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురి అవుచూ తీవ్ర భయాందోళనలు చెందుచున్నారు.

కావున నగరపాలక సంస్థ ద్వారా సప్లయి చేయబడుచున్న వాటర్ ను ఆధునిక సాంకేతిక ల్యాబరేటరీ నందు సమగ్ర పరీక్షలు నిర్వహించి వాటర్ పొల్యూషన్ నివారణకు తగిన చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

15/15- "మే" నెలలో "అతిసార వ్యాధి" తో చనిపోయిన షుమారు 10 మందికి కౌన్సిల్ ద్వారా సంతాపం తెలియచేస్తూ చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఒక్కొక్కరికీ అందచేయవలసినదిగా (కార్పొరేషన్ ద్వారా) ప్రతిపాదన చేయుచున్నాను.

16/16- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 4వ సారి ప్రమాణ స్వీకారం చేసిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఫోటో ని కౌన్సిల్ హాల్ లో పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

17/17- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్ లు, పంచాయతీలలో చెత్త పన్ను వసూలు చేసే కార్యక్రమాన్ని NDA కూటమి అధికారం చేపట్టగానే చెత్త పన్ను వసూలు కార్యక్రమాన్ని ఆపివేయమని ఆదేశాలు ఇచ్చినందుకు NDA ప్రభుత్వానికి నగర ప్రజల తరపున ధన్యవాదాలు తెలియచేస్తూ ప్రతిపాదిస్తున్నాను.

18/18- రాష్ట్రంలో NDA కూటమి అధికారం చేపట్టగానే పెన్షన్లను 3 వేల నుంచి 4 వేలకు పెంచి దివ్యాంగుల పెన్షన్ లను కూడా పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వానికి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదములు తెలియచేయాలని ప్రతిపాదించుచున్నాను.

19/19- రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన అన్నా క్యాంటీన్ లను పునరుద్దరించాలని NDA ప్రభుత్వం ఆదేశించటం నగరంలోని నిరుపేదలకు కూడా అన్నా క్యాంటీన్ ల ద్వారా ఆహారాన్ని పొందే అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తూ ప్రతిపాదిస్తున్నాను.

20/20- నగరంలోని Tax చెల్లించేటటువంటి అందరికీ కూడా Demand Notice వారి ఇళ్ళకు తీసుకెళ్ళి ఇచ్చే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

21/21- విజయవాడ నగరములో చాలా వరకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసినారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థలో రోజువారి వచ్చేటటువంటి సమస్య పరిష్కారంలో భాగంగా పైపు లైను నందు మ్యాన్ హోల్ నందు సిల్ట్, మట్టిని యంత్రముల ద్వారా తీసివేయుట జరుగుతుంది. తీసివేసిన మట్టిని పారవేయుటకు ప్రదేశములను (సిల్ట్ యార్డ్) ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

**<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:</u>**

22/22- 23వ డివిజన్ లోని 93వ సచివాలయం సెంట్రల్ నియోజకవర్గం మరియు సర్కిల్ వార్డుకి దూరంగా తూర్పు నియోజకవర్గం సర్కిల్-3 రత్నమాంబ వీధి నందు వుంది. సచివాలయం దూరంగా ఉండుట వలన ప్రజలకి చాలా అసౌకర్యంగా ఉంది. సేవలు అందించటానికి సచివాయం సిబ్బంది కూడా ఇబ్బంది పడుతున్నారు. కావున 93వ సచివాలయానికి సంబంధించిన ఏరియాలో డోర్నకల్ రోడ్డు VMC కాంప్లెక్స్ "వీధి రాజుల మేడ" మొదటి అంతస్తులో ఖాళీగా ఉన్నందున 93వ సచివాలయముకు కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

23/23- గతంలో కంట్రిబ్యూషన్ (50%) పై శానిటరీ వర్కర్స్ ని కాలనీలో ఏర్పాటు చేసారు. మరల వారిని గత 2 సం.ల నుండి తీసివేయడం జరిగినది. కాలనీలలో వర్కర్స్ సరిగ్గా లేక శానిటేషన్ సరిగ్గా లేదు. కావున వెంటనే కాలనీలలో 50% కంట్రిబ్యూషన్ పై వర్కర్స్ ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

24/24- 8వ డివిజన్ లో 7వ డివిజన్ కొండ ప్రాంతము నుండి సైడ్ డ్రైన్స్ వాటర్ 8వ డివిజన్ లోకి వచ్చి నీరు పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డు, టిక్కిల్ రోడ్డు, మినర్వా బ్యాక్ సైడ్ ఆదర్శ్ వీధి రోడ్డు లో నీళ్ళు నిలబడి ప్రజలకు ఇబ్బందిగా ఉంది కావున తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహన రావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

25/25- డివిజన్ లో రామలింగేశ్వర పేట ఆంజనేయస్వామి గుడి ఎదురు R.L.పేట, సాయిబాబా గుడి రోడ్డు, ఖాశిం గారి వీధి, అయోధ్యానగర్ సాయిబాబా గుడి రోడ్డు, శారద స్కూల్, వెంకటేశ్వర స్వామి వీధి యందు సైడు కాలువలు కొంత మేర దెబ్బ తిని మురుగునీరు పారుటకు అవకాశము లేనందున వాటిని రిపేరు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

26/26- రానున్నది వర్షాకాలం కాబట్టి దోమలు పెరిగి “మలేరియా”, “టైఫాయిడ్” లాంటి జ్వరాలు ప్రబలకుండా దోమల వ్యాప్తిని అరికట్టాలని ప్రతిపాదిస్తున్నాను.

27/27- భవానీపురం ఏరియాలో పార్టీ ఆఫీసుకు కేటాయించిన స్థలాన్ని స్వాధీనము చేసుకొని అక్రమంగా నిర్మిస్తున్న భవంతులను కార్పోరేషన్ స్వాధీనపరచుకొని ప్రజోపయోగాలకు అవసరమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

28/28- కార్పోరేషన్ కు చెందిన కళ్యాణ మండపాలు కొన్నిచోట్ల కొంతమంది ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ ఆక్రమించుకొని సామాన్య ప్రజలకు అందుబాటులో లేని విధంగా తయారు చేసారు. కావున VMC కళ్యాణ మండపాలను ఆక్రమణదారుల నుండి కాపాడి VMC కి ఆదాయం చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

29/29- డివిజన్ లో ఆవుల సమస్య ఎక్కువగా ఉండి చెత్తకుండీల వద్ద ఇబ్బందిగా మరియు రోడ్డు మీదకు రావడం వలన పాదచారులకు వాహనదారులకు ఇబ్బందిగా ఉంది. అదేవిధముగా కుక్కలకు Family Planning Operations వికటించిటము, Family Planning Operations సరిగ్గా జరగకపోవడం వలన కుక్కల సమస్య తీవ్రముగా ఉంది. Dust bins పారపోయడము, చెత్త కుండీల వద్ద ఆగము చేయడము వలన sanitation కి ఇబ్బందిగా ఉంది. కావున పై రెండు సమస్యలపై చర్యలు తీసుకొనవలెను అని ప్రతిపాదించుచున్నాను.

30/30- డివిజన్ UGD silt పూడుకుపోయి UGD ప్రవాహము సరిగా లేక over flow అవుతున్నది. కావున సరైన silt machine ఏర్పాటు చేసి UGD problem solve చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:</u>**

31/31- 15వ డివిజన్ లో "హిందూ విశ్వ బ్రాహ్మణ కమిటీ" వారు బరియల్ గ్రౌండ్ కావాలని కోరియున్నారు.

సదరు హిందూ విశ్వ బ్రాహ్మణులు '5' వేలు పైగా జనాభా ఉన్నారు. వీరి మతంలో మరణించిన తరువాత పూడిక చేయడం వారి ఆచారం. వీరి యొక్క ఆచారమును దృష్టి నందుంచుకుని 15వ వార్డులో SC, ST బరియల్ గ్రౌండ్ ప్రక్కన గల ఖాళీ స్థలమును వీరికి కేటాయించాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

32/32- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు జెండా చెట్టు వద్ద కమ్యూనిటీ హాలు నిర్మాణం 2023-2024 కార్పొరేటర్ డివిజన్ కి కేటాయించబడిన నిధులతో పూర్తి చేయుటకు మంజూరు చేసినప్పటికీ ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారభించబడలేదు.

కావున కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

33/33- విజయవాడ నగర విస్తీర్ణంతో జనాభా సంఖ్య పెరిగి ప్రతిరోజు నగరంలో జననాలు-మరణాలు నమోదు కూడా ఎక్కువగా జరుగుచున్నవి. ప్రస్తుతం నగరపాలక సంస్థ నందు ఉప గణాంక అధికారి (D.S.O) పోస్టు మాత్రమే మంజూరు చేయబడి ఆ పోస్టు నందు కూడా ప్రస్తుతం హెల్త్ విభాగం ఉద్యోగిని ఇన్ ఛార్జి ఉప గణాంక అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థ జనన-మరణ రిజిస్ట్రేషన్ విభాగమునకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి స్థాయి ఉప గణాంక అధికారి (D.S.O) పోస్టు ఖాళీని భర్తీ చేయుటకు తగు చర్యలు చేపట్టాలని మరియు నగరపాలక సంస్థ అవసర రీత్యా స్టాటస్టికల్ ఆఫీసర్ (S.O) పోస్టును మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

34/34- విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సాధారణ & ప్రత్యేక సమావేశాలు నిర్వహించబడు సందర్భంగా పత్రికా రిపోర్టర్లు మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కౌన్సిల్ సమావేశ హాలు నందు ప్రవేశం కల్పించుటకు తగు అనుమతి మంజూరు చేయాలని మరియు గతంలో మాదిరిగా నగర ప్రజలు కౌన్సిల్ హాలు పై అంతస్తు లోని గ్యాలరీ విభాగం నుండి సందర్శించునట్లు తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

35/35- విజయవాడ నగరపాలక సంస్థ హెల్త్ విభాగం నందు, వెహికల్ డిపో నందు పని చేయుచున్న కార్మికులకు ఇవ్వవలసిన యూనిఫామ్, చెప్పులు, సబ్బులు, కొబ్బరినూనె వంటి ఐటమ్స్ వెంటనే సకాలంలో అందించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

36/36- విజయవాడ నగరపాలక సంస్థ హెల్త్ విభాగం నందు శానిటేషన్, మలేరియా, ఆప్కాస్ కార్మికులుగా పని చేయుచున్న వారికి వేతన హెల్త్ అలవెన్సులు బకాయిలు వెంటనే చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

## ప్రత్యేక కమిటీల నుండి కౌన్సిల్ సమావేశమునకు వచ్చిన ప్రతిపాదనలు

### రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ:

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.26, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

37/37- 23వ డివిజన్ సూర్యారావు పేట లోని దాసరి వారి వీధి నందు గత కొద్ది రోజుల క్రితం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపు లైన్ మార్చడం జరిగింది. దీని కారణంగా రోడ్డు బాగా పాడైపోయింది. దీనివలన స్థానికులకి చాలా ఇబ్బందికరంగా ఉంది. కావున దాసరి వారి వీధి, బోయపాటి వారి వీధి నుండి ఏలూరు రోడ్డు వరకు క్రొత్త C.C రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.
*(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.4, తేది: 20-01-2024 నందు వాయిదా వేయడమైనది)*

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.28, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

38/38- డివిజన్ పరిధి లోని ఏలూరు రోడ్డు Appollo Pharmacy ప్రక్క సందులో side drains సౌకర్యముతో రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.6, తేది: 20-01-2024 నందు ఈ అంశమును చర్చించుటకు సంబంధిత అధికారులు సమావేశమునకు హాజరు కాకపోవుట వలన వాయిదా వేయడమైనది)*

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.29, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

39/39- డివిజన్ పరిధి లోని కార్మిక నగర్, మదర్ థెరిస్సా 2వ రోడ్డు కి side drains సౌకర్యముతో రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.7, తేది: 20-01-2024 నందు ఈ అంశమును చర్చించుటకు సంబంధిత అధికారులు సమావేశమునకు హాజరు కాకపోవుట వలన వాయిదా వేయడమైనది)*

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.30, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

40/40- డివిజన్ పరిధి లోని జమీందారు వీధిలో చివర old Prathibha Niketan Road ప్రక్కన గల 2 రోడ్లు side drains సౌకర్యముతో నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

*(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.8, తేది: 20-01-2024 నందు ఈ అంశమును చర్చించుటకు సంబంధిత అధికారులు సమావేశమునకు హాజరు కాకపోవుట వలన వాయిదా వేయడమైనది)*

**శ్రీమతి మొహమ్మద్ రెహనా నాహిద్, 19వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.31, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

41/41- 19వ డివిజన్ ఫకీర్ గూడెం స్క్యూ బ్రిడ్జి క్రిందన అండర్ పాస్ కొరకు స్థానికుల కోరిక మేరకు రోడ్డును త్వరితగతిన ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

*(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.9, తేది: 20-01-2024 నందు ఈ అంశమును చర్చించుటకు సంబంధిత అధికారులు సమావేశమునకు హాజరు కాకపోవుట వలన వాయిదా వేయడమైనది)*

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.34, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

42/42- మెట్రో opp: అప్పలనాయుడు వీధిలో *7* లైన్లలో మెట్లు మరియు సైడు కాలువలు వేయవలసినదిగా కోరడమైనది.

*(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.12, తేది: 20-01-2024 నందు ఈ అంశమును చర్చించుటకు సంబంధిత అధికారులు సమావేశమునకు హాజరు కాకపోవుట వలన వాయిదా వేయడమైనది)*

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.36, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

43/43- మారుతీనగర్ పెద్ద రామాలయం ప్రక్కన గల రెండు సందులకు CC రోడ్లు & సైడు కాలువలు వేయవలసినదిగా కోరడమైనది.

*(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.19, తేది: 20-01-2024 నందు ఈ అంశమును చర్చించుటకు సంబంధిత అధికారులు సమావేశమునకు హాజరు కాకపోవుట వలన వాయిదా వేయడమైనది)*

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.37, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

44/44- డివిజన్ పరిధిలోని హై స్కూల్ రోడ్డు, వాటర్ ట్యాంక్ రోడ్డులలో రోడ్లు, సైడ్ డ్రైన్స్ సౌకర్యముతో పునర్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

*(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.22, తేది: 20-01-2024 నందు ఈ అంశమును చర్చించుటకు సంబంధిత అధికారులు సమావేశమునకు హాజరు కాకపోవుట వలన వాయిదా వేయడమైనది)*

**శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.38, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

45/45- 1వ డివిజన్ R&B ఫ్లై-ఓవర్ నూజివీడు రోడ్డు 1వ డివిజన్ గాంధీజీ కాలనీ ఫ్లై-ఓవర్ క్రింద ఖాళీ స్థలములో పేద ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రదేశములో కమ్యూనిటీ హాలును నిర్మించాలని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తాటిపర్తి కొండారెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.44, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

46/46- 22వ డివిజన్ లోని కోత మిషన్ రోడ్డు మరియు గంగానమ్మ గుడి రోడ్డు బాగా పాడైపోయినవి. రోడ్డు బాగా డౌన్ అవ్వడం వలన వర్షం నీరు మరియు డ్రైనేజి వాటర్, రోడ్డు మీద నిలవడం జరుగుతుంది. ఈ రెండు రోడ్లు సి.సి. రోడ్లు ఏర్పాటు చేయగలరు.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.45, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

47/47- 43వ డివిజన్ లో హౌసింగ్ బోర్డు కాలనీ లో 3 రోడ్లు అధ్వాన్నముగా ఉన్నవి. ఆ మూడు రోడ్లు సరిగా లేక పోవుట వలన ప్రజలు బాగా ఇబ్బందిపడుచున్నారు.

ప్రజల యిబ్బందులను గమనించి General Funds తో శాంక్షన్ చేయగలరని కోరుతున్నాను. వర్షా కాలములో ఈ మూడు రోడ్లు ఎత్తు లేకపోవుట వలన మోకాళ్ళ లోతులో నీళ్ళు ఉంటున్నాయి. మీరు ప్రజల యొక్క బాధలను గమనించి వెంటనే ఈ క్రింది రోడ్లను వేయవలసినదిగా కోరుచున్నాను :

1) మసీదు రోడ్డు, 2) వాటర్ ట్యాంక్ రోడ్డు, 3) మాధవ రావు రోడ్డు.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.46, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

48/48- 43వ డివిజన్ పోలీసు కాలనీ 1వ రోడ్డు, 2వ రోడ్డు మరియు పార్కు రోడ్లు సరిగా లేకపోవుట వలన వర్షం వచ్చినపుడు రోడ్లు అన్నీ జలమయం అవుతున్నాయి. మరియు రోడ్ల సదుపాయం లేకపోవుట వలన స్థానిక ప్రజలు, పిల్లలు నడవటానికి కూడా ఇబ్బందులు మరియు అవస్థలు పడుచున్నారు. ప్రజల బాధలను గమనించి రోడ్లు శాంక్షన్ చేసి రోడ్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.47, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

49/49- 43వ డివిజన్ పరిధిలో గల పోలీసు కాలనీ లో వున్న2 సి.సి. రోడ్ల ను వేయవలసి యున్నది. సదరు రోడ్స్ లో నివసించు ప్రజల రాకపోకలు మరియు వాహన చోదకులకు తీవ్ర యిబ్బందికరంగా

ఉన్నందున, సదరు రోడ్లను సి.సి. రోడ్లుగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావలసినదిగా కోరుతున్నాను. వర్షా కాలములో వర్షపు నీరు నిలిచి ప్రజలకు యిబ్బందికరంగా వున్న దృష్ట్యా సైడ్ డ్రైయిన్స్ నిర్మించవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక, 16వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.49, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

50/50- కృష్ణానది పరివాహక ప్రాంత గృహములు వరద ముంపుకు గురి కాకుండా 2014-2019 మధ్యన మరియు 2019-2024 కాలంలో రిటైనింగ్ వాల్ నిర్మాణము పూర్తి చేసినారు. రిటైనింగ్ వాల్ కు ఉత్తరముగా గృహముల దగ్గర వరకు సుమారు 15 అడుగుల ఎత్తు వరకు ఇసుక బ్యాక్ ఫిల్లింగ్ చేసినారు. దాని మూలంగా సదరు ప్రాంతములోని గృహ వాసుల వాడుక నీరుతోపాటు వర్షపు నీరు పోవుటకు మార్గం లేక పల్లపు ప్రాంతాల గృహములలోనికి నీరు చేరుతున్నది. మురుగు నీరు, వర్షపు నీరు నిలబడి దోమలు వ్యాప్తి చెందుటయే కాక తీవ్ర దుర్గంధము వలన ప్రజలు అనారోగ్యానికి గురి అగుచున్నందున తక్షణమే సదరు ప్రాంతము నందు అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బంకా శకుంతలా దేవి, 25వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.54, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

51/51- మహమ్మద్ సుభానీ కాలనీ రోడ్డు పాడయిపోయినది కావున రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ వియ్యపు అమర్నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.55, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

52/52- మొఘల్రాజాపురం రావి చెట్టు సెంటర్ లో తోట నారాయణమ్మ వీధి లో మెట్లు మరియు సైడు కాలువలు వేయవలసినదిగా కోరడమైనది.

**శ్రీ కలపాల అంబేద్కర్, 5వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.57, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

53/53- 5వ డివిజన్ లోని క్రీస్తురాజపురం ఏరియా లో ఉన్న 4 రోడ్ల కల్వర్టులు బాగా పాడైపోయినాయి. కావున క్రొత్తగా కల్వర్టులు ఏర్పాటు చేయించగలరు.

**క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ:**

**శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి, 62వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.16, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

54/54- 62వ డివిజన్ లోని ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న కాలనీ మధ్య వీధికి అనగా Dr.No.77-38/2-01 to 77-38/2-40 వరకు ఉన్నటువంటి వీధికి "కోరుకొండ వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

*(ఇందుతోపాటు పై ప్రాంతములోని నివాసితుల యొక్క లేఖను జతపరచడమైనది)*

**శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.17, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

55/55- 27వ డివిజన్ దుర్గాపురం గులాబితోట ADC పార్కులో నిర్మితమైన ఓపెన్ ఆడిటోరియం కు శ్రీ వంగవీటి మోహనరంగా ఓపెన్ ఆడిటోరియం గా నామకరణము చేయుటకు ప్రతిపాదన.

స్థానికుల అభ్యర్ధన మేరకు ఓపెన్ ఆడిటోరియం కు "శ్రీ వంగవీటి మోహనరంగా ఆడిటోరియం" గా నామకరణము చేయుటకు కౌన్సిల్ ఆమోదము కొరకు ప్రతిపాదన చేయుచున్నాను.

**శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి, 62వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.20, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

56/56- విజయవాడ ఎల్.బి.ఎస్. నగర్ కట్ట రోడ్డుకు "కంరా రామానుజయ్య రోడ్డు" అనే నామకరణం చేయాలని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.21, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

57/57- పోలీస్ కాలనీ 2వ అడ్డ రోడ్డు డోర్ నెంబర్లు:76-14-35 to 76-14-54 గల వీధి చివరి వరకు స్థానికుడు, అందరికీ సుపరిచితుడు అయిన కీ.శే. మోరా నాగిరెడ్డి గారి పేరు పెట్టమని స్థానికులు కోరి ఉన్నారు. స్థానికుల అభిప్రాయం మేరకు అమరజీవి అయిన కీ.శే. "మోరా నాగిరెడ్డి వీధి" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదన చేస్తున్నాను.

*(ఇందుతోపాటు పై ప్రాంతములోని నివాసితుల యొక్క లేఖను జతపరచడమైనది)*

**శ్రీమతి గంగ గోదావరి, 47వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.22, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

58/58- 47వ డివిజన్ లోని K.L.రావు నగర్, 8వ లైను నందు గత 45 సం.ల నుండి నివాసం ఉంటూ కాలనీ మౌళిక వసతుల కల్పనలో ఆయన చేసిన కృషి మరువలేనిది. కావున స్థానిక ప్రజల కోరిక మేరకు Dr.No.5-7/7-49/2A to 5-7/7-48/2A వరకు (8వ లైన్) ఉన్నటువంటి వీధి కి "కట్టా మల్లేశ్వర రావు వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

*(ఇందుతోపాటు పై ప్రాంతములోని నివాసితుల యొక్క లేఖను జతపరచడమైనది)*

**శ్రీమతి గంగ గోదావరి, 47వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.23, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

59/59- 47వ డివిజన్ K.L.రావు నగర్ లో నివాసముంటున్న జంగం నరసింహారావు గారు స్థానికంగా 45 సం.ల నుండి నివాసం ఉండి, కాలనీ కొరకు ప్రధాన పాత్ర పోషించి కనీస అవసరాలు తీర్చడం మరియు కాలనీ లోని ప్రజలకు అన్ని వసతులు కల్పించడంలో ఆయన వంతు కృషి చేసియున్నారు. కావున స్థానికుల కోరిక మేరకు Dr.No.5-7/3-15 to 5-7/3-14 వరకు (3వ లైన్) ఉన్న వీధికి "జంగం నరసింహారావు వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

*(ఇందుతోపాటు పై ప్రాంతములోని నివాసితుల యొక్క లేఖను జతపరచడమైనది)*

**శ్రీమతి గంగ గోదావరి, 47వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.24, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

60/60- 47వ డివిజన్ లోని కీ.శే. కడిమెళ్ళ కొండంరాజు గారు స్థానిక ప్రజల అవసరాల కొరకు అనగా త్రాగు నీరు, రోడ్లు, కరెంటు, మరుగుదొడ్లు మరియు ఇళ్ళ రిజిస్ట్రేషన్ కొరకు అలుపెరగని పోరాటం చేసి స్థానిక ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు ఆయన వంతు పాత్రను పోషించినారు. కావున స్థానిక ప్రజల కోరిక మేరకు Dr.No.5-7/7-1 నుండి 5-7/7-14/10 వరకు మరియు Dr.No.5-7/7-15/3 నుండి 5-7/7-29 వరకు ఉన్నటువంటి వీధికి కీ.శే. "కడిమెళ్ళ కొండంరాజు వీధి" గా నామకరణం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

*(ఇందుతోపాటు పై ప్రాంతములోని నివాసితుల యొక్క లేఖను జతపరచడమైనది)*

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.25, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

61/61- 23వ డివిజన్ లోని బీసెంట్ రోడ్డు రామాలయం ప్రక్కన కీ.శే. లు వంగవీటి మోహన రంగా గారి విగ్రహాన్ని ప్రతిష్టించటానికి బీసెంట్ రోడ్డులోని స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు అందరూ అంగీకరించినారు. వంగవీటి మోహనరంగా గారు ఈ ప్రాంతములో శాసన సభ్యులుగా గతంలో ప్రజలకు ఎన్నో సేవలను అందించినారు. కావున, వంగవీటి మోహన రంగా గారి విగ్రహాన్ని బీసెంట్ రోడ్డులోని రామాలయం ప్రక్కన ఏర్పాటు చేసుకోవటానికి అనుమతిని ఇవ్వవలసినదిగా కోరుతూ ట్రాఫిక్ నకు ఎలాంటి అంతరాయము లేకుండా మా సొంత ఖర్చులతో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటామని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పుప్పాల నరసకుమారి, 21వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.26, తేది.29-06-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

62/62- 2024 వ సం.మునకు నగరపాలక సంస్థ తరపున యువజనోత్సవములు ఎప్పటి లాగానే జరుపుటకు ప్రతిపాదించు చున్నాను.

**మంచినీటి సరఫరా మరియు భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ:**

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా మరియు భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.22, తేది.02-07-2024 నందు "నగరములో పాడైపోయిన పైపు లైన్స్ మార్పు చేసి కొత్త పైపు లైన్లను వేయుటకు తీర్మానించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది":**

63/63- నగరంలోని ప్రజలకు మంచి నీటి సరఫరా విషయంలో శుద్ధి చేసినటువంటి స్వచ్ఛమైన మంచి నీటిని ప్రజలకు అందించి "డయేరియా" లాంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కొన్ని ప్రాంతాల్లో పాడైపోయిన పైపు లైన్లను వెంటనే మార్చాలని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా మరియు భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.23, తేది.02-07-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

64/64- 8వ డివిజన్ లో Old 5 Route (5, 13) Bus Routes కి యు.జి.డి. లైన్ వేయవలసినదిగా కోరుచున్నాను. వున్న యు.జి.డి. లైన్ సరిగ్గా పనిచేయుట లేదు. కావున, కొత్త లైన్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా మరియు భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.24, తేది.02-07-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

65/65- డివిజన్ లో మునిసిపల్ వాటర్ పైపు లైన్స్ వేసి 30 సంవత్సరములు పైగా అయినది. అవి ఇప్పుడు తుప్పుపట్టి జాయింట్ల దగ్గర విడిపోయి నీరు కలుషితమై ఎక్కువ చోట్ల ఎర్రగా మట్టి నీరు రావడం జరుగుతోంది. ఎప్పుడైనా పైపు లైన్లకు లీకులు ఏర్పడి రిపేరు చేయవలసి వచ్చినపుడు 7 అడుగులకు పైగా త్రవ్వవలసివస్తున్నది. అందువలన డివిజన్ లో పాడైపోయిన పైపుల స్థానంలో కొత్త పైపు లైన్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి బంకా శకుంతల దేవి, 25వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా మరియు భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.25, తేది.02-07-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

66/66- మహబూబ్ సుభానీ కాలనీ, అరండల్ పేట నందు వాటర్ లైన్ కొత్తది వేయవలెను. పాత వాటర్ లైన్ బాగా పాడైపోయినది, లీక్ అగుచున్నది. కావున, వాటర్ లైన్ వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు మరియు CPI (M) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా మరియు భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.26, తేది.02-07-2024 నందు "నగరము లోని మంచినీటి సరఫరా విషయములో శుద్ధి చేసినటువంటి స్వచ్ఛమైన మంచినీటిని ప్రజలకు అందించి నగరములో ఉన్న రిజర్వాయిర్లు 15 రోజులకి ఒకసారి క్లీనింగ్ చేసి వాటర్ సప్లై విభాగంలో సిబ్బందికి అవసరమైన పనిముట్లు అందుబాటులోకి తీసుకొనిరావలసినదిగా మరియు సిబ్బంది యొక్క సంఖ్యను పెంచాలని తీర్మానించుచూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.":**

67/67- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు తదితర ప్రాంతాల ప్రజలు మంచి నీటి సమస్యతో తీవ్ర యిబ్బందులు ఎదుర్కొనుచున్నారు:

1) మంచి నీటి సప్లై రిజర్వాయర్లు పూర్తిగా నిండుట లేదు, రిజర్వాయర్ల ను పూర్తిగా నింపి వాటర్ సప్లై చేయుటకు కృషి చేపట్టాలి.
2) సప్లై చేయుచున్న వాటర్ పొల్యూషన్ వాటర్ గా వున్నది. ప్రజలు డయేరియా కు గురియగుచున్నారు. పొల్యూషన్ నివారణ కు తగు చర్యలు చేపట్టాలి.
3) వాటర్ సప్లై రంగు మారి వస్తున్నవి, దీని వలన స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురియగుచున్నారు. వాటర్ పరీక్షలు నిర్వహించాలి.
4) వాటర్ పైపు లైన్లు, కల్వర్టుల క్రింద, సైడ్ డ్రైన్ ల వద్ద వున్న వాటిని మార్పు చేయుటకు లీకేజీల నివారణకు తగు చర్యలు చేయాలి.
5) వాటర్ సప్లై చేయు విభాగం సిబ్బంది సరిపోవడం లేదు. సిబ్బంది సంఖ్యను పెంచి సమస్య పరిష్కరించాలి.
6) వాటర్ సప్లై విభాగం సిబ్బందికి అవసరమైన పనిముట్లు, పైపులు, సామానులు అవసరమైన మేర అందుబాటులో వుండాలి.

పై తెలిపిన సమస్యలు పరిష్కరించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు మరియు CPI (M) ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా మరియు భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.27, తేది.02-07-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

68/68- విజయవాడ నగరపాలక సంస్థ పశ్చిమ నియోజకవర్గం ప్రాంతములో JnNURM పథకం ద్వారా భూగర్భ డ్రైనేజీ పథకం మంజూరు చేయబడి భూగర్భ పైపు లైన్ ఏర్పాటు, సూయజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ నిర్మాణాలు పూర్తి చేయబడినవి. కొన్ని ప్రాంతాలలో గృహ వినియోగ యు.జి.డి. కనెక్షన్స్ యివ్వడానికి అవసరమైన పైపు కనెక్షన్ ఏర్పాట్లు కూడా చేశారు. కానీ గృహ వినియోగ కనెక్షన్లు జాయింట్లు కలుపబడలేదు.

JnNURM పథకం ద్వారా కోట్లాది నిధులు ఖర్చుచేసి పూర్తి చేయబడిన యు.జి.డి. పథకం నేటికీ ప్రజా వినియోగములోనికి తీసుకురాకపోవడం వలన ఖర్చు చేయబడిన నిధులు దుర్వినియోగం అవుతాయి.

కావున, పశ్చిమ నియోజకవర్గం అన్ని డివిజన్ లలో కూడా భూగర్భ డ్రైనేజీ పథకమును ప్రజా వినియోగమునకు తీసుకువచ్చునట్లు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ అడపా శేషగిరి, 20వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా మరియు భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.28, తేది.02-07-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

69/69- 20వ డివిజన్ లో గల రణదీవి నగర్ ప్రాంతములో "Returning Wall" నిర్మించడం జరిగింది. దీనివల్ల అక్కడ ప్రజలకు టాయిలెట్స్ లేక చాలా ప్రోబ్లమ్ గా వుంది. కావున, 20వ డివిజన్ కు సంబంధించి 3 ప్రాంతాల్లో టాయిలెట్స్ నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ అడపా శేషగిరి, 20వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా మరియు భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.29, తేది.02-07-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

70/70- రణదీవి నగర్ ప్రాంతములో వాటర్ చాలా ప్రాబ్లంగా వున్నది. వాటరు రాక ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. అక్కడ బూస్టర్ వేసి వాటర్ ప్రాబ్లమ్ లేకుండా చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ బుల్లా విజయ కుమార్, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా మరియు భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.30, తేది.02-07-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

71/71- 49వ డివిజన్ ఫ్రైజర్ పేట ఏరియాలో భూగర్భ డ్రైనేజి కి అండర్ లైన్ పైప్ లైన్ వేశారు. కానీ ఇంటింటికీ కనెక్షన్ యివ్వలేదు. త్వరితగతిన పూర్తి చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బుల్లా విజయ కుమార్, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా మరియు భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.31, తేది.02-07-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

72/72- 49వ డివిజన్ ఫ్రైజర్ పేట మరియు టైలర్ పేట లందు రోజు మొత్తం కొండ పైన, క్రింద మంచి నీటి సరఫరా సక్రమంగా జరుగక ప్రజలు యిబ్బందులు పడుచున్నారు. కావున, పాత పైపు లైన్ స్థానంలో కొత్త పైపు లైన్ వేసి, ప్రజలకు ఇబ్బంది లేకుండా వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**లైటింగ్ మరియు పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ:**

**శ్రీ బాపటి కోటి రెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్ మరియు పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.7, తేది.02-07-2024 నందు "పార్కు స్థలం అన్యాక్రాంతం కాకుండా ఉండుటకు పార్కు స్థలము యందు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, పార్కును అభివృద్ధి పరచవలసినదిగా తీర్మానిస్తూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది":**

73/73- 43వ డివిజన్ పరిధిలో గల పోలీసు కాలనీ లో పార్కు స్థలము వున్నది. పార్కు స్థలము అన్యాక్రాంతము అగుటకు అవకాశము ఎక్కువగా వున్నది. అందువలన పార్కు స్థలమునకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించగలరని కోరుచున్నాను. ఆ తదుపరి పార్కును అభివృద్ధి చేయగలరని కోరుచున్నాను.

**శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్ మరియు పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.8, తేది.02-07-2024 నందు "ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలను తీసుకొనుటకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది":**

74/74- 1వ డివిజన్ నందు R&B ఫ్లై ఓవర్ వంతెన క్రింద సగం రోడ్డు చివర పిల్లలు ఆడుకొనులాగున పార్కు నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్ మరియు పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.9, తేది.02-07-2024 నందు "ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలను తీసుకొనుటకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది":**

75/75- 60వ డివిజన్ వాంబే కాలనీ రైల్వే ట్రాక్ వెళ్ళే రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన స్తంభాలకు కొత్త లైట్లను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్ మరియు పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.10, తేది.02-07-2024 నందు "ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలను తీసుకొనుటకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది":**

76/76- 64వ డివిజన్ లో గల NSC Bose Nagar, SC Colony లో వి.యం.సి. పార్కు కలదు. స్థానిక యస్.సి. నివాసితుల విజ్ఞప్తి మేరకు ఆ పార్కు స్థలాన్ని మెరకచేసి పడిపోయిన ప్రహరీ గోడలను పునఃనిర్మించడంతోపాటు, యస్.సి. సోదరుల నివాస గృహాలు (40 గజాలు) చిన్న చిన్న స్థలాలే. కావున స్థానిక విద్యార్థులు, చిన్న చిన్న పిల్లలు ఆటలు ఆడుకోవడానికి వీలుగా కొన్ని (చిల్డ్రన్) ఆట పరికరాలను ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్ మరియు పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.11, తేది.02-07-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

77/77- 64వ డివిజన్ పరిధిలో గల NSC Bose Nagar నుండి పాత కండ్రికకు వెళ్ళే మెయిన్ రోడ్డునకు వీధి లైట్లు కొంత దూరం గత సంవత్సరములో మన నగరపాలక సంస్థ తరపున అమర్చియున్నారు. తదుపరి రోడ్డు పొడవున పాత కండ్రిక వరకు వున్న కరెంట్ స్థంభాలకు నూతన వీధి లైట్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్ మరియు పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.13, తేది.02-07-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

78/78- 57వ డివిజన్ లో మెయిన్ రోడ్లు, అపార్ట్మెంట్ ల ఏరియాలో, న్యూ రాజరాజేశ్వరీ పేటలో మెయిన్ రోడ్డు, వెంకటేశ్వర స్వామి టెంపుల్ ఏరియాలో లైట్లు పాడైపోయినవి. ఆ ప్రాంతములో కొత్త లైట్లు సుమారు 30 లైట్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్ మరియు పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారు తీర్మానము నెం.15, తేది.02-07-2024 నందు ఆమోదిస్తూ కౌన్సిలు వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

79/79- సిద్దెం కృష్ణా రెడ్డి రోడ్డులో 2 ప్రాంతములలో మరియు సిద్దెం కృష్ణా రెడ్డి కమ్యూనిటీ హాలు వద్ద ఒకటి మరియు బాపనయ్య నగర్ రోడ్డులో ఒకటి మొత్తం 4 ప్రాంతములలో 'మినీ ఐమాక్స్ లైట్స్" ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**సెక్రటరీ,**

**విజయవాడ నగరపాలక సంస్థ.**

టు:

అందరు వార్డు మెంబర్లకు,

కో-ఆప్టెడ్ మెంబర్లకు

మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,

గౌరవ మేయరు గారికి,

డిప్యూటీ మేయరు గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,

,, అందరు శాఖాధిపతులకు,

,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) for the Council Meeting Dt.10-07-2024**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి), 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

80/80- విజయవాడ నగరంలో వీధి కుక్కలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు నేను కార్పోరేషన్ అధికారులకు, కౌన్సిల్ వారి ముందు ఈ సమస్య వుంచడం జరిగినది. కుక్కలకు ఆపరేషన్ లు త్వరగా ప్రారంభించాలని లేదా నగర శివారు ప్రాంతంలో కొంత స్థలం కేటాయించి వాటిని తరలించాలని కోరడం జరిగినది. కుక్కలపై అధికారులు దృష్టి పెట్టి వాటితో ప్రజలకు ఏర్పడే ఇబ్బందులకు ఒక పరిష్కార మార్గం చూడాలని ప్రతిపాదించుచున్నాను.

81/81- 36వ డివిజన్ లోని అలంకార్ వంతెన వద్ద నుండి పాత గవర్నమెంట్ హాస్పటల్ వెనుక భాగం వరకు వున్న సాంబమూర్తి రోడ్డుకు మాస్టర్ ప్లానులో 60' అడుగులుగా ఉన్న దానిని ఎటువంటి అభ్యంతరాలు తీసుకోకుండా ఏకపక్షంగా 80' అడుగులుగా మాస్టర్ ప్లానులో నిర్ణయించినారు. అందువలన ఈ రోడ్డులో ఇళ్ళు కట్టుకొను వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున దానిని 60' అడుగులుగా మాస్టర్ ప్లానులో ఉంచుతూ ఇంటి ప్లానులు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

82/82- 34వ డివిజన్ నందు locate అయి వున్న Mango Market ను తరలించే దిశగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ అడపా శేషగిరి, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

83/83- 20వ డివిజన్ ప్రాంతం గతంలో 41వ డివిజన్ క్రింద రంగా గారు (వంగవీటి) కార్పొరేటర్ గాను మరియు ఈ ప్రాంత నియోజక వర్గం MLA గాను పని చేసి ఉన్నారు. స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా రావు గారు చనిపోయిన పిదప ఆయన భౌతిక కాయాన్ని మా ప్రాంతంలో రణదీవి నగర్ లోపల కృష్ణా నది లో ఖననం చేయుట జరిగింది. కావున వారధి చివరి ప్రాంతంలో శ్రీ స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి స్మృతి వనం క్రింద ఏర్పాటు కోసం కార్పోరేషన్ వారు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

84/84- విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ లోని వెహికల్ డిపో లోని వాహనములను విజయవాడ లో మూడు సర్కిల్స్ కీ సమానంగా విభజించి మెయింటెనెన్స్ ఖర్చులు కూడా విడదీసి ఇచ్చినచో వాహనములను ఇంకా ఎక్కువ సౌలభ్యముగా వాడుకోవచ్చును. కాబట్టి తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

85/85- 10వ వార్డులో శానిటరీ సిబ్బంది చాలా తక్కువగా వున్నారు. వార్డుల యొక్క విస్తీర్ణత, కాలనీల పరిధిలు, drains, పెద్ద major drains యొక్క సంఖ్యని బట్టి శానిటరీ సిబ్బందిని నియమించవలెనని కోరుచున్నాను. అలాగే బాగా వయస్సు మళ్ళిన వారు, Long leaves లో వున్నవారు కూడా చాలా

మంది వున్నారు. మరి ఇటువంటి వారిని తొలగించి వారి స్థానములో వేరే వారిని నియమించినచో చాలావరకు శానిటేషన్ సమస్య తీరుతుంది కాబట్టి, వెంటనే కొత్తవారిని నియమించవలెనని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి జి.సుభాషిణి, కో-ఆప్షన్ మెంబరు గారి ప్రతిపాదన:**

86/86- 32వ డివిజన్ రాఘవేంద్ర థియేటర్ ఎదురుగా కళ్యాణమండపం నిర్మించడం జరిగింది. దానిని 3 నెలల క్రితం ప్రారంభోత్సవం చేసియున్నారు. అయిననూ తగిన సదుపాయములు లేవు. మంచినీరు, bathrooms, kitchen వంటివి ఏర్పాటు చేసి డివిజన్ ప్రజలకి అందుబాటులోకి తీసుకొని రావలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

87/87- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా AP టిడ్కో సంస్థ + ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం ద్వారా మంజూరు చేయబడి నిర్మించిన టిడ్కో నివాస గృహాలు 6,576. నిర్మాణ దశ లోనే అసంపూర్తిగా ఆగిన నివాస గృహాలు 2,544 ఉన్నవి. రాష్ట్రంలో నిర్మాణంలో పూర్తి కాకుండా మధ్య లోనే నిర్మాణాలు వదిలేసిన నివాస గృహాల నిర్మాణాలు పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక శాఖామాత్యులు శ్రీ పి.నారాయణ గారు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామాత్యులు శ్రీ కొలుసు పార్థసారథి గారు రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశము నందు చర్చిస్తూ గృహ నిర్మాణాలు పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించడమైనది.

కావున విజయవాడ నగరంలో కూడా టిడ్కో సంస్థ ద్వారా చేపట్టి అసంపూర్తిగా వదిలేసిన నివాస గృహాలు 2544 కూడా పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

88/88- విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించబడిన 15వ ఆర్థిక సంఘం నిధులతో మంజూరు కాబడిన మంచినీటి సప్లయి పైపు లైన్లు పనులు వెంటనే ప్రారంభించి పూర్తి స్థాయిలో త్వరితగతిన పూర్తి చేయుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

89/89- విజయవాడ నగరపాలక సంస్థ ఆప్కాస్ కార్మికులుగా నమోదు కాబడిన శానిటేషన్ కార్మికుల వేతనం రాష్ట్ర ప్రభుత్వ G.O.Ms.No.36 ప్రకారం నెలకు రూ.21,000/-లు చెల్లించబడుచున్నది. ఆప్కాస్ నందు నమోదు చేయకుండా వివిధ కాంట్రాక్టు సంస్థల ద్వారా సప్లయి చేయబడుచున్న శానిటేషన్ కార్మికుల వేతనాలు తీవ్ర వ్యత్యాసం కొనసాగుచున్నవి. ఒక ప్రైవేటు కాంట్రాక్టు సంస్థ ద్వారా సప్లయి అయిన శానిటేషన్ కార్మికులకు ఒక డివిజన్ నందు నెలకు వేతనం రూ.15,000/-లు చెల్లించబడుచూ, అదే కాంట్రాక్టు సంస్థ మరొక డివిజన్ లో కేవలం నెల వేతనం రూ.10,000/-లు చెల్లిస్తున్నారు. నెలకు కార్మికులకు రవాణా ఛార్జీలు షుమారు రూ.2,500/-లు అవుచున్నవి. నెలకు వేతనం రూ.10,000/-లు పొందే కార్మికులు రవాణా ఛార్జీలు పోగా మిగిలిన వేతనం రూ.7,500/-లు కుటుంబ అవసరాలకు సరిపోక తీవ్ర జీవన సమస్యలు ఎదుర్కొనుచున్నారు.

సుప్రీమ్ కోర్టు మార్గదర్శక ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు అమలు జరపాలని నిర్దేశించబడినవి. కావున ప్రైవేట్ కాంట్రాక్టు సంస్థలకు ఇచ్చు టెండరు నిబంధన లందు వారు సప్లయి చేయబడుచున్న శానిటేషన్ మరియు ఇతర కాంట్రాక్టు కార్మికుల వేతనాలు కనీసం

నెలకు రూ.15,000/-లు గాను, మరియు ESI + EPF షేర్ ధనం అదనముగా చెల్లించబడునట్లు నిర్దిష్ట చర్యలు చేపట్టి కార్మికులకు కనీస వేతనాలు ఆయా కాంట్రాక్టు సంస్థలు అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

90/90- విజయవాడ నగర పశ్చిమ నియోజకవర్గ పరిధి లోని లేబరు కాలనీ నందు స్టేడియం నిర్మాణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

91/91- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పని చేయుచున్న ఆప్కాస్ కార్మికులు మరియు వివిధ ప్రైవేట్ కాంట్రాక్టు సంస్థల ద్వారా సప్లయి చేయబడుచున్న కాంట్రాక్టు కార్మికులు వేతనాల నుండి ప్రతి నెల మినహాయించబడుచున్న ESI + EPF షేర్ ధనం ఆయా సంస్థలకు సకాలంలో జమ చేయకపోవడం వలన కార్మికులు తీవ్రంగా నష్టపోవుచున్నారు. మరియు ESI, EPF కార్డులు కార్మికులకు సప్లయి చేయకపోవడం వలన ESI సేవలు కార్మికులు పొందడం లేదు. ఈ విధంగా ESI షేర్ ధనం దుర్వినియోగం అవుచున్నది. కార్మికులు అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు స్వంత డబ్బులు ఖర్చు చేసి వైద్య సేవలు పొందుచూ తీవ్ర ఆర్ధిక సమస్యలకు గురి అవుచున్నారు.

కావున కార్మికుల వేతనాల నుండి మినహాయించబడిన ESI, EPF షేర్ ధనమును కార్మికులు వినియోగించుకొనుటకు అవసరమైన గుర్తింపు కార్డులు కార్మికులకు నగరపాలక సంస్థ ద్వారా సప్లయి చేయుటకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

92/92- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ జాడా పాపయ్య వీధి, తేత్రా స్వామీ పిళ్ళి వీధి రోడ్ల నిర్మాణ పనులు మంజూరై నిర్మాణాలు జరగక పెండింగ్ లో ఉన్నవి. కావున పై తెల్పిన రెండు రోడ్ల నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

93/93- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తిపన్ను రెవెన్యూ అసెస్మెంట్లు షుమారు 2 లక్షలు ఉన్నవి. CDMA వారి ERP మాడ్యూల్ ప్రకారం ప్రతి అసెస్మెంట్ ను క్షేత్ర స్థాయి పరిశీలన నిర్వహించి పొరపాట్లు జరగకుండా రెవెన్యూ ఆదాయమును పూర్తి స్థాయిలో నగరపాలక సంస్థకు రాబట్టవలసియున్నది. కానీ కొన్ని అసెస్మెంట్లు క్షేత్ర స్థాయి పరిశీలనలో అవరోధాలు వలన పొరపాట్లు జరిగి రెవెన్యూ పెండింగ్ బకాయిలుగా మారి కోర్టు వివాదాలకు నెట్టబడుచున్నవి. మరికొన్ని అసెస్మెంట్లు పొరపాట్లుగా నమోదు కాబట్టి స్థాయి సంఘం తీర్మానాల ద్వారా రద్దుపరచబడుచున్నవి. దీనివలన నగరపాలక సంస్థకు ఆర్ధిక నష్టం వాటిల్లుచున్నది.

నగరపాలక సంస్థకు ఉన్న 3 సర్కిల్ విభాగాలలో రెవెన్యూ ఆఫీసర్ (R.O) పోస్టులు భర్తీ చేయకపోవడం వలన ERP మాడ్యూల్ ప్రకారం రెవెన్యూ ఆస్తిపన్ను అసెస్మెంట్లు క్షేత్ర స్థాయి పరిశీలనకు లోపం ఏర్పడుచున్నది. నగరపాలక సంస్థ రెవెన్యూ ఆదాయం రాబట్టడంలో పొరపాట్లు జరగకుండా నివారించుటకు 3 సర్కిల్స్ రెవెన్యూ విభాగము లందు అకౌంటెంట్, అడిషనల్ అకౌంటెంట్ క్యాడర్ పోస్టులందు పని చేయుచున్న ఎంప్లాయీస్ లను రెవెన్యూ ఆఫీసర్ (RO) పోస్టు లందు విధులు నిర్వహణకు నియమించుట వలన ఆస్తిపన్ను రెవెన్యూ పొరపాట్లు జరగకుండా తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

94/94- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఎవెన్యూ మొక్కలు పెంపకం జరగకపోవడం వలన వర్షాకాల నేటి పరిస్థితులలో కూడా వాతావరణ పర్యావరణ సమతూల్యత కొరవడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున నేటి వర్షాకాల సీజన్ లో ఎవెన్యూ ప్లాంటేషన్ నగరంలో విరివిగా మొక్కలు నాటి పర్యావరణ సమతూల్యం సాధించడానికి దోహదపడవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

95/95- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో AP టిడ్కో సంస్థ + ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం ద్వారా నిర్మించబడిన గృహ సముదాయాల ప్రాంతంలో రోడ్లు, డ్రెయిన్లు, కరెంట్, వాటర్ తదితర మౌళిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని మరియు మౌళిక సదుపాయాల కల్పన అనంతరం నగరంలో ఇప్పటికే గుర్తించబడిన అర్హులైన లబ్దిదారులకి నిర్మాణాలు పూర్తి చేయబడిన నివాస గృహాలు వెంటనే కేటాయించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బోండా ఉమా మహేశ్వరరావు, శాసన సభ్యులు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వారి ప్రతిపాదన:</u>**

96/96- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వ డివిజన్ లో నివాసముంటున్న శ్రీ వట్టె 63 వెంకటేశ్వరరావు గారి కుమారుడైన "కీ.శే. వట్టె రాజ కుమార్" గారి పేరున ఆర్.కె.ఫౌండేషన్ ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసే అనేక సామాజిక కార్యక్రమములు నిర్వహిస్తున్నారు. వారి యొక్క సేవలను గుర్తించి 63వ డివిజన్ లోని EWS కాలనీ నందలి 4 మరియు 5వ లైన్లలో నగరపాలక సంస్థ ద్వారా నూతనముగా నిర్మిస్తున్న ఉద్యానవనమునకు కీర్తిశేషులైన "వట్టె రాజ కుమార్ నగరపాలక సంస్థ ఉద్యానవనము" గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

EWS Colonyలో ప్రజా ప్రయోజనాలను దృష్టినందుంచుకొని EWS Welfare Association వారు పార్కు నందు జిమ్ పరికరాలు అందించుటకు సిద్దముగా వున్నారు.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

97/97- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా ఆస్తి విలువ ఆధారంగా ప్రతి సంవత్సరం 0.13% నివాస భవనములకు మరియు నివాసేతర భవనములకు 0.30% ఆస్తిపన్ను పెంపుదల కొనసాగుచున్న విధానమును నూతనముగా రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వము రద్దు చేయుటకు ఎన్నికల ప్రణాళిక నందు రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చియున్నారు.

కావున ఆస్తివిలువ ఆధారంగా పై తెల్పిన విధముగా ఆస్తిపన్ను పెంపుదల చేసి వసూలు చేయు విధానమును ఉపసంహరించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

98/98- విజయవాడ నగరం లోని మొగల్రాజపురం, నందమూరి నగర్ ప్రాంతాలలో ఇటీవల డయేరియా కారణంగా మరణించిన వ్యక్తులకు ఎక్స్ గ్రేషియా వారి కుటుంబ సభ్యులకు చెల్లించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

99/99- విజయవాడ నగరంలో చాలా ప్రాంతాలలో ఎక్కువగా దోమలు ఉంటున్నాయి. ఇప్పుడు మరి వర్షాకాలం కాబట్టి వాటి తీవ్రత ఎక్కువ వుంటుంది. వాటితో వచ్చే రోగాలు కూడా ఎక్కువవుతాయి కాబట్టి వర్షాకాలంలో దోమల ద్వారా వచ్చే సీజనల్ రోగాలను, డెంగ్యూ, మలేరియా, బోదకాలు వంటి వాటిని తగ్గించుటకు గాను మలేరియా సిబ్బంది ద్వారా గుంటలలో ఆయిల్ బాల్స్ వేయుట, కాల్వలలో మందు చల్లించుట, ప్రతి ఇంటింటినీ వెరిఫికేషన్ చేసి ట్యాంకులలో లార్వా పెరగకుండా, వేస్ట్ మెటీరియల్స్ లో వాటర్ నిల్వ ఉండకుండా చర్యలతో పాటు ఫాగింగ్ వంటి దోమల నివారణకు తగిన జాగ్రత్త చర్యలను ఎక్కువ మొత్తములో చేపట్టి ఈ సీజనల్ వ్యాధులను పూర్తి స్థాయిలో నిర్మూలన చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రతిపాదించుచున్నాను.

100/100- విజయవాడ నగరంలో పలు ప్రాంతాలలో వర్షాల కారణంగా చెట్లు పడిపోయి ప్రభుత్వ ఆస్తులకు ప్రజల వాహనాలకు, పాదచారులకు అనుకోకుండా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పుడు వర్షాకాలం కాబట్టి హార్టికల్చర్ డిపార్టుమెంటు వారికి తెలియజేయునది ఏమనగా పెద్ద పెద్దగా ఎదిగి, వాలిపోయి వున్న చెట్లు వర్షానికి పడిపోయే చెట్లు మరియు ఎండిపోయిన చెట్లను గుర్తించి ప్రమాదానికి ముందుగానే ప్రజలకు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలుగకుండా వర్షాకాలం కాబట్టి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

101/101- విజయవాడ నగరపాలక సంస్థలో వివిధ క్యాటగిరీలలో పని చేయుచున్న సిబ్బంది విధి నిర్వహణలో మరణించినచో వారికి జనరల్ ఫండ్ నుండి మట్టి ఖర్చులను గుంటూరు కార్పొరేషన్ వారు ప్రియాంబుల్ ప్రకారము ది.16-11-2016న C.R.No.1657 ప్రకారం రూ.25,000/- కుటుంబ సభ్యులకు చెల్లించుచున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థలో పని చేసి చనిపోయిన (వివిధ క్యాటగిరీలలో) వారికి కూడా రూ.25,000/-లు చనిపోయిన ఎంప్లాయిలకు జనరల్ ఫండ్ నుండి వారి కుటుంబ సభ్యులకు రూ.25,000/-లు ఇవ్వగలరని గతములో కమీషనరు గారిని కోరటమైనది. అందుకు కమీషనరు గారు అంగీకరించినారు. అందుకు VMC మేనేజర్ గారిని ఫైల్ ఫాలో అప్ చేయమని చెప్పియున్నారు. మరియు షరాబు ద్వారా మట్టి ఖర్చుల నిమిత్తం రూ.25,000/-లు ఇవ్వమని Note File పై కమీషనరు గారు సంతకం చేసి త్వరగా implement చేయమని చెప్పినారు.

కానీ, మేనేజరు గారు ఆ యొక్క ఫైలును ప్రక్కన పెట్టియున్నారు.

చనిపోయిన వారు కేవలం PH workers మొత్తము 8 మంది. కావున పైన తెలిపిన వారికి వెంటనే రూ.25,000/-లు ఇవ్వవలసినదిగా ప్రతిపాదన చేయటం జరిగింది.

102/102- విజయవాడ నగరంలో చాలా ప్రాంతాలు కొండ ప్రాంతాలే. ప్రతి వర్షాకాలం మనకు కొండ చరియలు విరిగి చాలా చోట్ల ఇళ్ళు, ప్రాణాలు ప్రజలకు గాయాలు జరిగినవని వార్తలు వింటూనే ఉన్నాము. కావున అలా కొండ ప్రాంతాలలో కొండ చరియలు విరిగి ఇలా ప్రమాదాలు జరుగకుండా "Mess" లను మరియు కొండలపై మరీ ఎత్తులలో ఇళ్ళ నిర్మాణాలు జరుగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

103/103- విజయవాడ నగరంలో కుక్కల బెడద చాలా ఎక్కువగా ఉంది. గడచిన 6 నెలలలో చాలా మంది ప్రజలు కుక్క కాటుకు గురి అయినారు. చాలామంది చిన్న పిల్లలను కుక్కలు వెంటాడి కరుస్తున్నాయి. ప్రజలు – పిల్లలు, వాహనదారులు అందరూ కూడా రోడ్డు పైన నడవాలంటే చాలా భయపడుతున్నారు. కావున కుక్కల నియంత్రణకు ఆపరేషన్లు చేసి ప్రజలను కరవకుండా తగు చర్యలు తీసుకుని కుక్క కాటుకు గురి అయిన వారికి తగిన వైద్యం ప్రభుత్వం ద్వారా వాక్సిన్లు ఇవ్వవలసినదిగా ప్రజల ప్రాణాలు కాపాడవలసినదిగా కోరుతున్నాను.

**శ్రీమతి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

104/104- 45వ డివిజన్ లో గల రోటరీ నగర్ లోపల కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడం జరిగినది.

సదరు కమ్యూనిటీ హాల్ నందు ఫ్లోర్ వర్క్స్, ఎలక్ట్రికల్ వర్క్స్, ఇంటీరియల్ వర్క్స్ పూర్తి కానందున త్వరగా పూర్తి చేయవలయును. షుమారు '10' నెలల నుండి ఆ పనిని ఆపి వేసినారు. స్థానికులకు ఎంతో ఉపయోగకరమైన సదరు పనిని వెంటనే మొదలు పెట్టి పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**ది.10-07-2024 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

105/105- ది.16-09-2023 నందు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ నందు జరిగిన సమావేశపు మినిట్స్ ద్వారా, రాష్ట్రంలోని 132 పట్టణ ప్రాంతాలు మరియు 56 గ్రామీణ ప్రాంతాల లోని 188 జంక్షన్ లలో నూతన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుటకు టెండర్లను ఆహ్వానించవలసినదిగా కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిని కోరడమైనది. వీటికి అగు ఖర్చును పట్టణ ప్రాంతాలలో సంబంధిత పురపాలక / నగరపాలక సంస్థలు వాటి జనరల్ నిధుల నుండి భరించు విధముగాను, రూరల్ ప్రాంతాలలో రోడ్డు సేఫ్టీ నిధుల ద్వారా సంబంధిత పురపాలక / నగరపాలక సంస్థలకు రీయింబర్స్ చేయుటకు ప్రతిపాదనలు ఆమోదించడమైనది. వీటిలో విజయవాడ నరములోని సర్కిల్-1, 2 & 3 ఏరియాలలో 16 జంక్షన్ లలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేని ప్రాంతములలో నూతనముగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయుటకు, అటులనే విజయవాడ రూరల్ ప్రాంతములో 5 జంక్షన్ లలో నూతనముగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు వున్నవి.

తదనుగుణముగా, కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు RFP పద్ధతిలో టెండర్లు పిలిచి, పై తెలిపిన పట్టణ ప్రాంతాలు మరియు గ్రామీణ ప్రాంతాలలో, రెండు సంవత్సరముల నిర్వహణతో నూతన ట్రాఫిక్ సిగ్న లింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుటకు M/s. SPT నెట్-వర్క్స్ హైదరాబాద్ వారికి పనిని అప్పగిస్తూ Letter of Acceptance (LoA) ఇవ్వడమైనది. సదరు కాంట్రాక్టు ఏజెన్సీ వారిని సంబంధిత కమీషనర్ల ద్వారా అగ్రిమెంట్ పూర్తి చేసుకొని పనులు చేపట్టవలసినదిగా కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు సదరు LoA నందు ఆదేశించడమైనది.

ట్రాఫిక్ సిగ్నల్స్ కు సంబంధించి విజయవాడ నగరములోని సర్కిల్-1, 2 & 3 ఏరియాలలో మొత్తము 37 జంక్షన్ లలో 16 జంక్షన్లు నగరపాలక సంస్థచే ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు CC కెమెరాలను ఏర్పాటు చేసి నిర్వహణ చేయుట జరుగుచున్నది. మిగిలిన 21 జంక్షన్ లలో నూతనముగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయుటకు మరియు 2 సంవత్సరాల పాటు నిర్వహణ

చేయుటకు కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు ఆమోదము తెలిపిన అంచనాలు సర్కిల్ వారీగా ఈ క్రింది విధముగా ఉన్నవి.

| క్రమ సంఖ్య | సర్కిల్ | జంక్షన్ పేరు | మొత్తము |
|---|---|---|---|
| 1 | సర్కిల్-1 | భవానిపురం – జోజీ నగర్ చర్చి జంక్షన్ | 22,28,000.00 |
| 2 | సర్కిల్-1 | భవాని పురం – స్వాతి జంక్షన్ | 22,28,000.00 |
| 3 | సర్కిల్-1 | వన్ టౌన్ – గద్ద బొమ్మ సెంటర్ జంక్షన్ | 16,17,000.00 |
| 4 | సర్కిల్-1 | టూ టౌన్ – Vgvg చౌక్ | 22,28,000.00 |
| 5 | సర్కిల్-1 | టూ టౌన్ Y.V రావు ఎస్టేట్స్ జంక్షన్ | 16,17,000.00 |
| 6 | సర్కిల్-1 | టూ టౌన్ చిట్టి నగర్ జంక్షన్ | 22,28,000.00 |
| 7 | సర్కిల్-1 | ప్రకాశం విగ్రహం జంక్షన్ | 23,08,000.00 |
| | | **సర్కిల్-1లో 7 జంక్షన్ లకు మొత్తము** | **1,45,62,000.00** |

| క్రమ సంఖ్య | సర్కిల్ | జంక్షన్ పేరు | మొత్తము |
|---|---|---|---|
| 8 | సర్కిల్-2 | A.S నగర్ – పైపుల రోడ్ | 22,28,000.00 |
| 9 | సర్కిల్-2 | సూర్యారావుపేట – పుష్ప హోటల్ ట్రాఫిక్ పాయింట్ జంక్షన్ | 16,71,000.00 |
| 10 | సర్కిల్-2 | సూర్యరావు పేట – RTARTA జంక్షన్ | 16,71,000.00 |
| 11 | సర్కిల్-2 | అలంకార్ జంక్షన్ | 23,08,000.00 |
| | | **సర్కిల్-2 లో 4 జంక్షన్ లకు మొత్తము** | **78,78,000.00** |

| క్రమ సంఖ్య | సర్కిల్ | జంక్షన్ పేరు | మొత్తము |
|---|---|---|---|
| 12 | సర్కిల్-3 | కృష్ణలంక స్క్వ్యూ బ్రిడ్జి జంక్షన్ & జ్యోతి మహల్ జంక్షన్ | 16,71,000.00 |
| 13 | సర్కిల్-3 | మాచవరం – రామవరప్పాడు జంక్షన్ | 16,71,000.00 |
| 14 | సర్కిల్-3 | పటమట – ఆటోనగర్ గేటు | 16,71,000.00 |
| 15 | సర్కిల్-3 | కనకదుర్గమ్మ వారధి @ బిగ్ బజార్ | 11,54,000.00 |
| 16 | సర్కిల్-3 | PNBS ఔట్ గేటు -1 | 11,54,000.00 |
| | | **సర్కిల్-3 లో 5 జంక్షన్ లకు మొత్తము** | **73,21,000.00** |

| క్రమ సంఖ్య | సర్కిల్ | జంక్షన్ పేరు | మొత్తము |
|---|---|---|---|
| 17 | రూరల్ | కృష్ణలంక – స్క్వ్యూ బ్రిడ్జి జంక్షన్ & జ్యోతి మహల్ జంక్షన్ | 17,31,000.00 |

| | | | |
|---|---|---|---|
| 18 | రూరల్ | మాచవరం – రామవరప్పాడు | 17,31,000.00 |
| 19 | రూరల్ | పటమట – ఆటోనగర్ గేటు | 23,08,000.00 |
| 20 | రూరల్ | కనకదుర్గమ్మ వారధి @ బిగ్ బజార్ | 23,08,000.00 |
| 21 | రూరల్ | PNBS ఔట్ గేటు - 1 | 17,31,000.00 |
| | | **రూరల్ ఏరియాలో 5 జంక్షన్ లకు మొత్తము** | **98,09,000.00** |

పై పట్టిక ప్రకారము,

a. **సర్కిల్-1లో 7 జంక్షన్ లకు అగు మొత్తము - రూ.1,45,62,000.00**

b. **సర్కిల్-2 లో 4 జంక్షన్ లకు అగు మొత్తము - రూ. 78,78,000.00**

c. **సర్కిల్-3 లో 5 జంక్షన్ లకు అగు మొత్తము - రూ. 73,21,000.00**

d. **రూరల్ ఏరియా లో 5 జంక్షన్ లకు అగు మొత్తము - రూ. 98,09,000.00**

కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశముల ప్రకారము గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో పై తెలిపిన పనులకు ఆమోదం పొంది అగ్రిమెంట్లు పూర్తి చేయడమైనది.

కావున, పై తెలిపిన సర్కిల్-1, 2 & 3 నందు 16 జంక్షన్లకు మరియు రూరల్ ఏరియా లో 5 జంక్షన్లకు నూతనముగా ట్రాఫిక్ సిగ్నలింగ్ పరికరాల సరఫరా, ఇన్స్టలేషన్ మరియు 2 సంవత్సరాల నిర్వహణ కొరకు (a, b & c) పనులకు అవసరమగు రూ.2,97,61,000/- మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ 2024-2025 బడ్జెట్ నందు ఆమోదించబడిన రూ.4.65 కోట్లు జనరల్ నిధుల **(Budget Code 410-33-01 under Capital Expenditure)** నుండి మరియు రూరల్ ఏరియాలో 5 జంక్షన్లకు **(d)** పనికి అవసరమగు రూ.98,09,000/- మొత్తమును రోడ్ సేఫ్టీ ఫండ్స్ నుండి రీఇమ్బర్సుమెంటు ద్వారా పొందుటకు ప్రభుత్వం వారి ఆదేశము మేరకు గౌరవ మేయర్ గారి నుంచి తీసుకున్న ముందస్తు చర్యను ర్యాటిపై చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.E3-103993/2024)

106/106- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని 33వ డివిజన్ సత్యనారాయణపురం నందు గల కర్మల భవనం బిల్డింగ్ బ్లాక్ 1 – 8.30 మీ X15.00 మీ = 124.50 చ||మీ అనగా సుమారు 1340 చ॥ అ॥ విస్తీర్ణము, బ్లాక్ 2–3.90 మీ X 15.00 మీ = 58.50 చ||మీ అనగా సుమారు 630 చ॥ అ॥ విస్తీర్ణము మరియు బ్లాక్ 3–6.90 మీ X 12.25 మీ = 84.50 చ||మీ అనగా సుమారు 909 చ॥ అ॥ విస్తీర్ణము గల భవనములు పూర్తిగా శిథిలమై పనికి రాని స్థితిలో ఉన్నదని ఎస్టేట్ ఆఫీసర్ వారు ది.04.03.2024న జరిగిన అధికారుల సమీక్షా సమావేశంలో తెలియజేసినారు.

పైన తెలుపబడిన భవనములు నిర్మించి 45 సంవత్సరములు పైబడి నందున పూర్తిగా శిథిలమై మరమ్మత్తులకు పనికి రాదు మరియు ప్రమాదములు జరుగకుండా సదరు భవనమును తొలగించవలసిన ఆవశ్యకత వున్నది.

కావున, ఓపెన్ ఆక్షన్ పద్ధతి ద్వారా సదరు భవనమును పడగొట్టి శిథిలములను తరలించుకొనిపోవుటకుగాను మరియు రికార్డుల నుండి తొలగించుటకు కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి గౌరవ మేయరు గారు తీసుకున్న ముందస్తు చర్యలను ధృవీకరించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.

(Rc.E11-103686/2024)

107/107- 2020-21 సంవత్సరమునకు గాను 15వ ఆర్థిక సంఘం నిధుల క్రింద విజయవాడ నందు నీటి సరఫరా మరియు SWM / శానిటేషన్ కోసము మొత్తము రూ.6200.00లక్షలు కేటాయించి, 1 మరియు 2వ విడతలలో ProceedingsRoc.No.1175034/2020/Q2, Dt.18-12-2020 of the Commissioner and Director of Municipal Administration, Guntur మరియు Proceedings Roc. No. 1175034/2020/Q2-2, Dt.05-05-2021 of the Commissioner and Director of Municipal Administration, Guntur ప్రకారం విడుదల చేసియున్నారు. ఆ మొత్తమును CCFMS ద్వారా క్రొత్త PPD అకౌంట్ కు సర్దుబాటు చేయబడ్డాయి. ఆ మొత్తమును 15వ ఆర్థిక సంఘం లోని మంజూరు అయిన పనుల ప్రయోజనము కోసం మాత్రమే వినియోగించుకోవలసియున్నది.

2020-21 సంవత్సరమునకు గాను 15 వ ఆర్థిక సంఘం నిధుల క్రింద విజయవాడ నందు నీటి సరఫరా మరియు SWM / శానిటేషన్ క్రింద పనులు ప్రతిపాదించబడి CR.No.MC/2021-2022/416, Dt.15.07.2021ప్రకారము కౌన్సిల్ వారి ఆమోదముతో Proceedings Roc. No.4561427/2021/Q2-8, Dt.17-08-2021 of the Commissioner and Director of Municipal Administration, Guntur ప్రకారము CDMA వారి పరిపాలన ఆమోదము పొందడమైనది. ఆ పనులు పురోగతిలో ఉన్నవి. మరియు CFMS క్రింద పార్టు బిల్లులు ప్రాసెస్ చేయబడ్డాయి.

గవర్నమెంట్ వారి Memo No.2209591/UBS/2023, of MA&UD, GoAP, Dt.05.03.2024 ను అనుసరించి ఈ క్రింది సూచనలతో స్థానిక మునిసిపల్ కమిషనర్లకు అనుమతి ఇవ్వడమైనది.

1. For cancellation of bills uploaded in CFMS under 15th FC 2020-21, 2021-2022 & 2022-23 (1st installment), 14th FC & Municipal General funds only to the extent which are permissible as per 15th FC norms.
2. To obtain revised Council Resolution for change of source of funding towards making payments for the bills cancelled from 15th FC 2022-23 Grants.
3. To utilize Municipal General Fund for any shortfall of dovetailing / convergence from 15th FC grant to AMRUT 2.0/SBM (U) 2.0 etc.,

గౌరవ నీయులైన మేయర్ గారు ప్రభుత్వ మెమో: 2209591/UBS/2023, నందలి సూచనల సంబంధించిన బిల్లులు మొత్తం రూ.953.29 లక్షలు 15వ ఆర్థిక సంఘం యొక్క 2022-2023 సం:పు నిధుల నుండి ఈ క్రింది బిల్లులను చెల్లించుటకు అనుమతి ఇవ్వడమైనది.

| Sl. No. | Name of the work to be cancelled in CFMS | CFMS ID | Amount Rs.in lakhs | Source of the Fund (14thFC/ 15thFC/ General Fund) |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | Replacement of 160mm Dia HDPE pipeline in Krishna Nagar cross roads in 13th Division in work division-III area. (Rc.EE3/112940/2021) | 2023-1069856 | 5.51 | 15th FC Tied Grant |
| 2 | Replacement of existing old water supply distribution pipelines ofvarious sizes in 40th div in cir-1. | 2023-2090231 | 27.12 | 15th FC Tied Grant |
| 3 | Construction of 1500KL ELSR for improvement of water supply in Nandamuri Nagar 58th division. (Rc.E11-101779/2022.) | 2023-1358261 | 86.82 | 15th FC Tied Grant |
| 4 | Replacement of 160mm Dia HDPE pipeline in Lakshmi hospital road and cross roads and Siva Shankar Road in 13" Division in work division- III area. (Rc.EE3/112938/2021) | 2023-1041028 | 4.63 | 15th FC Tied Grant |
| 5 | Replacement of old 250 mm Dia DI distribution pipelines in place of damaged pipes at Christurajpuram road from LIC Colony Booster to Pedda Bavi center at Gunadala in 5th Division. (Rc.EE3/113006/2021) | 2023-1432226 | 19.74 | 15th FC Tied Grant |
| 6 | Replacement of existing old water supply distribution pipelines of various sizes in 41st div in cir-1 | 2023-1597342 | 20.34 | 15th FC Tied Grant |
| 7 | Replacement of old 250 mm Dia DI distribution pipelines in place of damaged pipes atChristurajpuram road from Arul Nagar Community Hall to MythriNagar Junction Gunadala in 5th Division. (Rc.EE3-113012/2021) | 2023-1436723 | 19.74 | 15th FC Tied Grant |
| 8 | Construction of 1500 KL ELSR at Lorry Stand in 40th Division of West Constituency. (Rc.E6-113939/2021) | 2023-724587 | 138.66 | 15th FC Tied Grant |
| 9 | Replacement of old 250 mm Dia DI distribution pipelines in place of damaged pipes at Christurajpuram road from Pedda Bavi center to Arul Nagar Community Hall at Gunadala in 5th Division. (Rc.EE3-113008/2021) | 2023-1436693 | 19.74 | 15th FC Tied Grant |
| 10 | Replacement of 110mm and 160mm Dia HDPE pipeline from Green land buster to Pakeer Gudem outfall drain crossing and main road and Police line rallies colony road in 19th Division in work division- IIIarea. (Rc.EE3/112943/2021) | 2023-1549994 | 6.26 | 15th FC Tied Grant |
| 11 | Construction of 1500 KL capacity ELSR at Ramalingeswara Nagar, Opp new STP and pumping main and distribution pipelines in 15th division in work division-III area. (EE3-117141/21) | 2023-1030845 | 162.76 | 15th FC Tied Grant |

| | | | | |
|---|---|---|---|---|
| 12 | Construction of 1500KL capacity ELSR at Ramalingeswara Nagar Opp New STP and Pumping Main and Distribution Pipeline in 15th Div. | 2023-2200517 | 84.78 | 15th FC Tied Grant |
| 13 | Providing Infrastructure and pathways to informativesolid wastemanagement knowledge center | 2023-2198927 | 56.78 | 15th FC Tied Grant |
| 14 | Providing 400mm Dia DI K9 Pumping main from Gangireddhula Dibba PadavalaRevu Jn to proposed 1500KL ELSR GVR Nagar area (About 2.80KM)<br>(Rc.E11- 102203/2022) | 2023-2067814 | 67.77 | 15th FC Tied Grant |
| 15 | Replacement old existing damaged water supply distribution pipeline with HDPE | 2023-2197842 | 4.33 | 15th FC Tied Grant |
| 16 | Repairs replacements and providing of old existing damaged and new water supply distribution pipelines with G.I.HDPE and Dia pipes if various sizes in 46th div. | 2023-2167212 | 11.29 | 15th FC Tied Grant |
| 17 | Construction of 1500KL capacity ELSR for improvement of Water Supply in Nandamuri Nagar extension area in 58th Division.<br>(Rc.E11-101779/2022) | 2023-2506939 | 77.47 | 15th FC Tied Grant |
| 18 | Providing 500 mm Dia D.I K9 pumping main from Head water works to Lorry stand in 38th & 40th Divisions in West Constituency. With Reverse tendering process.<br>(Rc.E6-113940/2021) | 2023-2500390 | 52.99 | 15th FC Tied Grant |
| 19 | Replacements of old water supply distribution pipelines of various sizes in 39th division in circle-I area.<br>(Rc.E6-113953/2021) | 2023-2328246 | 14.80 | 15th FC Tied Grant |
| 20 | Replacement of existing old water supply distribution pipelines of various sizes in 42nd Division in Circle - I Area.<br>(Rc.E6-113951/2021) | 2023-2422298 | 13.13 | 15th FC Tied Grant |
| 21 | Providing Rider mains and inspection chambers to sewage system in Hilly areas, in Division Nos.37 & 38.<br>(Rc.E6-102758/2020) | 2023-422847 | 2.75 | 14th FC |
| 22 | Replacement of existing damaged sewerage DI pumping main from Ayodhya Nagar DP Station to Devi Nagar DP Station (14th FCG 2017-18)<br>(E11-116540/2020) | 2023-389137 | 55.88 | 14th FC |
| | | | **953.29** | |

కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి గౌరవనీయులైన మేయర్ గారు ముందస్తుగా ఆమోదించిన చర్యను ర్యాటిఫై చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.CE-104100/2024)

108/108- శ్రీ పిన్నింటి వెంకట దుర్గారావు, పి.హెచ్.వర్కర్ ది.09-02-2024 తేదీన గల వారి అర్జీ నందు వారు బ్యాక్ లాగ్ పోస్టులో వికలాంగుల కోటా క్రింద కృష్ణాజిల్లా కలెక్టర్ వారి ఉత్తర్వులు నెం.A/133/2018, Dt.24-02-2021 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థలో పి.హెచ్.వర్కరుగా నియమితుడై ది.24-03-2021 నుండి పని చేయుచున్నానని మరియు తన స్వగ్రామము మచిలీపట్నం అని తన పిల్లలు కూడా మచిలీపట్నంలో చదువుచున్నారని వారి యోగక్షేమాలు చూచుకొనుటకు ఇబ్బందిగా ఉన్నందున తనను మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్ కు బదిలీ చేయవలసినదిగా అర్జీ దాఖలు చేసియున్నారు.

ఇందుపై తెలియచేయునది ఏమనగా శ్రీ పిన్నింటి వెంకట దుర్గారావు, పి.హెచ్.వర్కరు వారు బ్యాక్ లాగ్ పోస్టులో వికలాంగుల కోటా క్రింద కృష్ణా జిల్లా కలెక్టర్ వారి ఉత్తర్వుల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థలో ది.24-03-2021 నుండి పని చేయుచున్నారు. సదరు వర్కరు 90% అంగ వైకల్యము కలిగియున్నారు. ఉద్యోగములో చేరిన నాటి నుండి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయములోని 103 పుర సేవా కేంద్రము ఎటువంటి రిమార్కులు లేకుండా విధులు నిర్వహిస్తున్నారు. అతనిపై ఎటువంటి క్రమశిక్షణా చర్యలు కానీ, అభియోగములు కానీ ఏమియు లేవు. తన ఉద్యోగ బదిలీ నిమిత్తము మచిలీపట్నం నగరపాలక సంస్థ నందు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు అర్జీపై మచిలీపట్నం నగరపాలక సంస్థ వారు CDMA వారి నుండి నో-అబ్జెక్షన్ పొందుటకు కౌన్సిల్ తీర్మానము నెం.366 ది.04-12-2023 ద్వారా ఆమోదము చేసి, సదరు వర్కరు అర్జీని Roc.No.6277/2023/F2, dt.29-12-2023 గా గల లేఖ ద్వారా CDMA వారికి పంపియున్నారు.

కావున, శ్రీ పిన్నింటి వెంకట దుర్గారావు, పి.హెచ్.వర్కరు వారిని విజయవాడ నగరపాలక సంస్థ నుండి మచిలీపట్నం నగరపాలక సంస్థకు బదిలీ చేయు విషయములో NOC ఇచ్చుటకు గాను కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.F11-108972/2023)

109/109- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు G.O.Ms.No.37, dt.15-03-2024 of Industries & Commerce (M.III) Department నందు ఇంజనీరింగ్ శాఖలు, కార్పోరేషన్లు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖలు, కార్పోరేషన్లు, ప్రభుత్వం నోటిఫై చేసిన రేట్ల ప్రకారం seignorage ఫీజు, (డి ఎం ఎఫ్ & మెరిట్) చెల్లింపులకు సంబంధించి కమిటీ యొక్క సిఫార్సుల మేరకు ప్రభుత్వ పనులలో వినియోగించే పనులకు సంబంధించి చెల్లించాల్సిన ఛార్జీలను అంచనాలతో చేర్చడం విధముగా ఆదేశాలు జారీ చేసియున్నారు.

కావున, పైన పేర్కొన్న G.O. ను (జత చేయడమైనది) విజయవాడ నగరపాలక సంస్థ నందు చేయు పనులకు వర్తింప చేయుటకు రికార్డ్ చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.SE-129000/2019)

110/110- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో ఉన్న డా.కె.యల్.రావు హెడ్ వాటర్ వర్క్స్ నందు గల 5 MGD, 5 MGD (New), 8 MGD 11 MGD మరియు 16 MGD ప్లాంట్స్, 10 MGD ప్లాంట్ రామలింగేశ్వర నగర్ మరియు 46 MLD ప్లాంట్ గంగిరెద్దుల దిబ్బ గుణదలలో గల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ మరియు సింగ్ నగర్ రామలింగేశ్వర నగర్ మరియు ఆటోనగర్ లలో గల 7 సీవేజ్ ట్రీట్మెంట్

ప్లాంట్స్ (130 MLD) నిర్వహణకు లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ ప్రతినిత్యము అవసరమైయున్నది. ఒక సంవత్సర కాల నిర్వహణకు షుమారు 525 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ అవసరమైయున్నది.

సదరు ఒక సంవత్సరమునకు (అక్టోబర్-2024 నుండి సెప్టెంబర్-2025) లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ సరఫరా మరియు చిన్న క్లోరిన్ సిలిండర్లు నిర్వహణ ఛార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.89,63,000/-లు అవసరమైయున్నది.

కావున నగరపాలక సంస్థ నందు గల హెడ్ వాటర్ వర్క్స్ నకు ఒక సంవత్సర కాలమునకు అవసరమైయున్న 525 మెట్రిక్ టన్నుల లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ మరియు చిన్న క్లోరిన్ సిలిండర్లు నిర్వహణ ఛార్జీల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.89,63,000/-లను నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.E6-109058/2024)

111/111- (లేటు) శ్రీ రావాల సురేష్ కుమార్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా సర్కిల్-1 పరిధిలోని AE-1 (Electrical) వాటర్ సప్లై సెక్షన్ లోని డా.కె.ఎల్.రావు హెడ్ వాటర్ వర్క్స్ నందు ఫిల్టర్ బెడ్ ఆపరేటర్ గా ఉద్యోగము చేయుచూ అనారోగ్య కారణం వలన ది.25-03-2024న మరణించినారు.

సదరు శ్రీ రావల సురేష్ కుమార్ (లేటు) భార్య శ్రీమతి రావల రూప గారు తన భర్తకు చెందిన ఎక్స్ గ్రేషియా ఇప్పించవలసినదిగా కోరియున్నారు.

G.O.Ms.No.25 (Finance Deparment), dt.18-02-2019 ప్రకారము అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేయుచూ మరణించిన వారికి రూ.2.00 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించవలసినదిగా యున్నది.

కావున శ్రీమతి రావల రూప గారికి రూ2.00 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించుటకు గౌరవ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.E6-106332/2024)

112/112- రాష్ట్ర ప్రభుత్వము వారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మునిసిపల్ కార్పోరేషన్ ఉద్యోగులకు కరువు భత్యములను పెంచుతూ ఈ క్రింది తెలిపిన విధముగా రెండు ఉత్తర్వులను జారీ చేసియున్నారు.

1) G.O.Ms.No.28, తేది.15-03-2024లో 26.39% నుండి 30.03% వరకు పెంచుతూ, తేది.01-01-2023 నుండి వర్తింపచేయుటకు, ఏప్రిల్, 2024వ నెల జీతము నుండి నగదు రూపములో చెల్లించుటకు మరియు బకాయిలను మూడు వాయిదాలలో అనగా ఆగస్టు, 2024; నవంబరు, 2024 మరియు ఫిబ్రవరి, 2025 నెలల్లో చెల్లించవలసినదిగా ఉత్తర్వులను జారీ చేసినారు.

మరియు

2) G.O.Ms.No.30, తేది.15-03-2024లో 30.03% నుండి 33.67% వరకు పెంచుతూ, తేది.01-07-2023 నుండి వర్తింపచేయుటకు, జులై, 2024వ నెల జీతము నుండి నగదు రూపములో చెల్లించుటకుమరియుబకాయిలను మూడు వాయిదాలలో అనగా సెప్టెంబర్, 2024; డిసెంబర్, 2024 మరియు మార్చి, 2025 నెలల్లో చెల్లించవలసినదిగా ఉత్తర్వులను జారీ చేసినారు.

అందుపై ప్రభుత్వము వారు జారీ చేసిన పైన తెలిపిన ఉత్తర్వుల నందు సూచించినట్లు విజయవాడ నగరపాలక సంస్థలోని జనరల్ ఫండ్ నుండి జీతములు పొందు అందరు మునిసిపల్ కార్పోరేషన్ ఉద్యోగులకు కరువు భత్యములను వర్తింపచేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C1-120905/2015)

113/113- శ్రీ యన్. కోటేశ్వర రావు గారు విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతము సూపరింటెండెంట్ గా ఇంజనీరింగ్ సెక్షన్ నందు పని చేయుచున్నానని తాను ది.31-03-2024 వ తేదిన స్వచ్ఛంద పదవీ విరమణ పొందుటకు నిర్ణయించుకొనినానని కనుక తనను ది.31.03.2024 నుండి అమలయ్యే విధముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగాను, సదరు అర్జీని రూల్ నెం.44 ఆఫ్ Andhra Pradesh State Revised Pension Rules ప్రకారము నోటీసుగా భావించి స్వచ్ఛంద పదవీ విరమణకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

Andhra Pradesh State Revised Pension Rules.44 ప్రకారము ఎవరైనా ఉద్యోగి 33 సంవత్సరముల సర్వీసు లేదా 58 సంవత్సరముల లోపు వయస్సు వున్నా యెడల స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హత కలిగియుండుదురు. సదరు అర్జీదారుడైన శ్రీ యన్.కోటేశ్వర రావు గారు ది.12-01-1988వ తేదీన జూనియర్ అసిస్టెంట్ గా సర్వీసులో చేరియున్నారు. దరిమిలా సీనియర్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ గా పదోన్నతి పొందినారు. ప్రస్తుతము సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తించుచున్నారు. ఇప్పటికీ 35 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నది. వారి పుట్టిన తేది.04-07-1965 గా నమోదై యున్నది. వారికి సాధారణ పరిస్థితులలో ది.31-07-2027 వరకు సర్వీసు మిగిలియున్నది. పై పేర్కొన్న రూలు 44 ప్రకారము 3 నెలల ముందస్తు నోటీసు జారీ చేసియున్నందున 35 సంవత్సరముల సర్వీసు పూర్తి అయివున్నందున వారు స్వచ్ఛంద పదవీ విరమణకు అర్హులు.

పై స్వచ్ఛంద పదవీ విరమణ అర్జీపై పునరాలోచించుకొనుటకు గాను ది.12-03-2024న నోటీసు జారీ చేసిన దరిమిలా ది.14-03-2024న వారి లేఖ ద్వారా సదరు స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయాన్ని శ్రీ యన్. కోటేశ్వర రావు గారు ధృవీకరించియున్నారు. వారు ది.31-03-2024న పదవీ విరమణకు చేసియున్నారు. G.O.Ms.No.366 MA, dt.17-04-1982 ప్రకారము సూపరింటెండెంటు ఆ పై స్థాయి వారికి కౌన్సిల్ వారు అపాయింట్మెంట్ అథారిటీ అయివున్నది.

కావున, ఎలక్షన్ కోడ్ ది.16-03-2024 నుండి అమలు లోనికి వచ్చినందున శ్రీ యన్. కోటేశ్వర రావు, సూపరింటెండెంట్ వారిని ది.31-03-2024 సాయంత్రము నుండి స్వచ్ఛంద పదవీ విరమణ ఉత్తర్వులను జరీ చేసిన ఆఫీసు చర్యలను ర్యాటిపై (క్రమబద్ధీకరణ) చేయుటకు గాను కౌన్సిల్ వారిని కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C1-123626/2023)

114/114- విజయవాడ నగరపాలక సంస్థ నందు మేనేజర్-1, రెవెన్యూ ఆఫీసర్-1, అకౌంటెంట్-1 మరియు అడిషనల్ అకౌంటెంట్-1 పోస్టులు మంజూరు కాబడి ఉన్నవి. పదవీ విరమణ కారణముగా ప్రస్తుతము మేనేజర్, అకౌంటెంట్ మరియు రెవెన్యూ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నవి.

సదరు పోస్టులను ఫీడర్ కేటగిరి అయిన సూపరింటెండెంట్ క్యాడరు నుండి సీనియారిటీపై పదోన్నతి ఇవ్వవలసియున్నది. సదరు పోస్టులు 44570-127480 (RPS-2022) పే స్కేల్స్ నందు కలవు.

G.O.Ms.No.366 MA of Housing, Municipal Administration and Urban Development Department dt.17-04-1982 ప్రకారము సూపరింటెండెంట్ మరియు తత్సమాన స్కేలు గల పోస్టులలో నియమించుటకు కౌన్సిల్ వారికి అధికారము కలదు.

